# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

January - March 2019 | For private circulation only | Volume - 1 Issue - 4





దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2019 సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ పాత్రికేయులు సతీష్ చందర్. వేదికపై జెల్లి విల్సన్, డా॥ చుక్కా నాగభూషణం, మేళం భాగ్యారావు, అల్లాడి దేవకుమార్ తదితరులు

## రాజకీయ పార్టీలకు రాజ్యాంగ లక్ష్యాలను గుర్తుచేసేందుకే
# దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో


- సతీష్ చందర్


**రాజకీయ పార్టీలకు రాజ్యాంగ లక్ష్యాన్ని గుర్తు చేసేందుకు దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో తోడ్పడాలని ప్రముఖ పాత్రికేయులు ఎమ్. సతీష్‌చందర్ పిలుపునిచ్చారు. ఆదివారము విజయవాడ హోటల్ మనోరమలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో "దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2019" పై నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగించారు.**

ఈ సమావేశానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్ అధ్యక్షత వహించారు. సతీష్‌చందర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ వచ్చిన తరువాత కూడా దళిత ఆదివాసీలకు వినసర్జిత వృత్తులే దిక్కయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించిన సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో ఆడిట్ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అడగడం, ప్రశ్నించడం ధర్మం మరియు అవసరమని, ఆ పని చేయడంతోనే ఇప్పుడు అమలవుతున్న రక్షణ చట్టాలు, శాసనాలు రూపొందాయని అన్నారు. ప్రాథమిక విద్యాస్థాయిలోనే వివక్షత, అంటరానితనాన్ని రూపుమాపేవిధంగా పాఠ్యాంశాలను రూపొందించాలన్నారు. అదేవిధంగా దళిత గిరిజనులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములపై అసెంబ్లీలో శ్వేత పత్రాన్ని విడుదల చేసి చర్చించాలని ఆయన కోరారు. పరువు హత్యలను నియంత్రించేందుకు ప్రత్యేక రక్షణ చట్టము తీసుకురావాలని ఆయన సూచించారు. కులాధిపత్య శక్తుల చేత అవమానాలకు, అత్యాచారాలకు గురైన దళిత, ఆదివాసీ మహిళలు మీటూ స్ఫూర్తితో నిందితులపై కేసులు నమోదు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు., ప్రభుత్వ కార్పోరేషన్లు, వ్యవసాయ మార్కెట్ యార్డ్స్ మరియు అన్ని రకాల నామినేటెడ్ పోస్టులు సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా ఎస్.సి., ఎస్.టి లకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు.

ఏ కారణం లేకుండా నిన్ను ఇతరులు విమర్శిస్తున్నారంటే ..నీవు చేస్తున్న పనిలో విజయం సాధించబోతున్నావన్నమాటే. అకారణంగా విమర్శ్యే విమర్శ విజయానికి నాంది. –డా॥ బి.ఆర్. అంబేద్కర్